# సీమ
# అస్తిత్వ కేతనం



75

డా॥ శాంతి నారాయణ
అమృతోత్సవ సంచిక

# సీమ
## అస్తిత్వ కేతనం

డా॥ శాంతినారాయణ
అమృతోత్సవ సంచిక

ప్రచురణ : జులై, 2022

డిజైనింగ్, బుక్ మేకింగ్ : జుగాష్విలి
డిటిపి : ఆర్. భాగ్యలక్ష్మి

ముద్రణ :
దక్కన్ ప్రెస్, హైదరాబాద్.

ప్రతులకు :
డా॥ శాంతి నారాయణ
202, ఎస్.ఎస్. అపార్ట్‌మెంట్స్
మారుతీనగర్, అనంతపురం – 515001.
ఆంధ్రప్రదేశ్.
మొబైల్ : 8074974547
Email : vimalasanthi9@gmail.com

అన్ని పుస్తక కేంద్రాలు
www.kinigi.com

వెల : 500/-

# విషయసూచిక

## సంబోధన


| | | | |
|---|---|---|---|
| 1. | మట్టి వాసనలు మరువని సాహితీవేత్త | డా॥ మండలి బుద్ధప్రసాద్ | 18 |
| 2. | ఆయన రచనలు ఆయన చైతన్యానికి నిదర్శనం | సురవరం సుధాకరరెడ్డి | 19 |
| 3. | ఆయన రచనలోని సాంద్రత ... | డా॥ కె.వి. రమణాచారి | 21 |
| 4. | రాయలసీమ గుండెచప్పుడు... | డా॥ నందమూరి లక్ష్మీపార్వతి | 22 |
| 5. | అమృతోత్సవ అభినందనలు | పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ | 23 |
| 6. | నిబద్ధమైన సాహిత్యకారుడు 'శాంతి' | ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి | 24 |
| 7. | అభినందనలు | కె. శివారెడ్డి | 26 |
| 8. | నా సాహితీ స్నేహితులలో ప్రధానమైన వ్యక్తి | డా. ఎబికె ప్రసాద్ | 27 |
| 9. | 'అనంత' కాంతిమణి | ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ | 28 |
| 10. | దివిటీలెన్నున్నా సూర్యుడొక్కడే | డా॥ కత్తి పద్మారావు | 29 |
| 11. | మానవత్వ వజ్ర శిఖరం | ఆచార్య తుమ్మల రామకృష్ణ | 31 |
| 12. | అభినందన | బి.యస్. రాములు | 33 |
| 13. | మేమిద్దరం ధర్మార్జునులం! | డా॥ దీర్ఘాసి విజయ భాస్కర్ | 34 |
| 14. | ఆర్ద్ర భావుకునికి అక్షరాభినందన | డా॥ నందిని సిధారెడ్డి | 36 |
| 15. | శ్రామిక వర్గ రచయిత | ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి | 37 |
| 16. | సందేశం | డా॥ అంపశయ్య నవీన్ | 38 |
| 17. | రాయలసీమ వాగ్దానం శాంతినారాయణ | భూమన్ | 39 |
| 18. | సాహితీ స్రష్ట | షేక్ హుస్సేన్ సత్యాగ్ని | 40 |
| 19. | గొప్ప కథకులలో అగ్రగణ్యులు | కుం. వీరభద్రప్ప | 41 |
| 20. | ప్రజల భాషకు పెద్ద పీట | శీలా వీర్రాజు | 42 |
| 21. | శుభాశంసన | ఆచార్య శలాక రఘునాథ శర్మ | 43 |
| 22. | అనంత సీమ సాహిత్య చైతన్య ప్రతీక | పెనుగొండ లక్ష్మీనారాయణ | 44 |
| 23. | సాహిత్య కృషీవలుడు శాంతి నారాయణ | తెలకపల్లి రవి | 46 |


## సంభాషణ


| | | | |
|---|---|---|---|
| 1. | ఒక క్షతగాత్రుడు ఒక పోరాట యోధుడు! | డా. రాధేయ | 50 |
| 2. | అనంత కథాపరిమళం | దాట్ల దేవదానం రాజు | 52 |
| 3. | సగౌరవ కథకుడు శాంతి నారాయణ | ఖదీర్ బాబు | 54 |

5. శాంతినారాయణ కథల్లో ప్రాంతీయ అస్తిత్వ స్పృహ — ప్రొఫెసర్ కె. శ్రీదేవి — 135
6. శాంతినారాయణ కథలు – దళిత బహుజన దృక్పథం — కె.పి. అశోక్ కుమార్ — 151
7. స్త్రీల సంవేదనని వినిపించిన శాంతినారాయణ కథలు — గుడిపాటి వెంకటేశ్వర్లు — 156
8. అసహాయత నుంచి ఆత్మవిశ్వాసం దాకా... — డా॥ ఎం. ప్రగతి — 162
9. శాంతి నారాయణ కథలు – ఆధునికత ... — జి. వెంకటకృష్ణ — 169
10. ... అనంత శ్రమ జీవన ప్రతిబింబాలు — డా. కె. నాగేశ్వరాచారి — 172
11. రాజకీయ సంస్కరణ లక్ష్యంగా సాగిన.. — అట్టాడ అప్పల్నాయుడు — 176
12. శాంతినారాయణ గారి కథల్లో తాత్త్విక దృక్పథం — డా॥ ఎస్. షమీఉల్లా — 179
13. డా॥ శాంతినారాయణ గారి కథల్లో మానవ సంబంధాలు — డా॥ వి.ఆర్. రాసాని — 185
14. ... కలం నుండి జాలువారిన నాలుగు నవలికల గుచ్ఛం — శిరంశెట్టి కాంతారావు — 194
15. ధిక్కరించడమే ధ్యేయంగా సాగిన రచన — దేరంగుల శ్రీనివాస్ — 197
16. ప్రతి రచనా సామాజిక ఆచరణ — పలమనేరు బాలాజి — 202
17. అభ్యుదయ దృక్పథ కథాపథగామి — డా॥ పి.సి.వెంకటేశ్వర్లు — 207
18. అనంత జిల్లా రచయితల సంఘాన్ని ... — ఉప్పరపాటి వెంకటేశులు — 221
19. తెలుగు సాహిత్యం – విమలాశాంతి సాహిత్య పురస్కారాలు — డా॥ ఎ.ఎ. నాగేంద్ర — 225

## అనుశీలన

1. మానవతా దీపాలు — మధురాంతకం రాజారాం — 232
2. ఈ కవితలు మూడు దశాబ్దాల చరిత్రకు రుజువులు — కె. శివారెడ్డి — 236
3. కొత్త అక్షరాల్లోకి స్వాగతిస్తూ......... — జి. లక్ష్మీనర్సయ్య — 241
4. నెర్రెలు విచ్చిన సీమ మట్టి పగుళ్లలో నుంచీ ... — బండి నారాయణ స్వామి — 244
5. 'పల్లేరు ముళ్ళ' నుంచీ 'నమ్ముకున్న రాజ్యం'లోకి — ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి — 254
6. సరైన సమయంలో సరైన కథాసంపుటి — ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి — 257
7. సామాజిక అశాంతికి అక్షర రూపం... — అట్టాడ అప్పల్నాయుడు — 262
8. ఏడు పదుల స్వతంత్రం మీద ప్రశ్నల గుర్తులే... — ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి — 265
9. చూపుడు వేలు — సింగమనేని నారాయణ — 272
10. దళిత బహుజన తాత్వికతకు సిసలైన సాహిత్యరూపం — జి. లక్ష్మీనర్సయ్య — 275
11. "నాగలకట్ట సుద్దులు" మాండలిక సొగసులు — డా. ఎబికె ప్రసాద్ — 280
12. శాంతి సీమాంతరంగం — ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి — 284
13. ప్రజాదృక్పథమే వూపిరిగా... — ఎ.కె. ప్రభాకర్ — 288
14. విశిష్ట నవలికలు–విభిన్న కోణాలు — గుడిపాటి వెంకటేశ్వర్లు — 295

## పరిశీలన




డా॥ ఎస్. షమీఉల్లా

కవి, విమర్శకుడు, లెక్చరర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల

బుక్కపట్నం


# శాంతినారాయణ గారి కథల్లో తాత్త్విక దృక్పథం

"పెజాసేవా మట్టిగడ్డా? కూనీకోర్లూ మట్కావాల్లూ ఇసిపేటాకులాడిచ్చే వాల్లూ యేస్సెల కొంపలు నడిపేవాల్లూ తాగుబోతులూ సారాయమ్మే వాల్లూ రౌడీ నాయాల్లూ యెన్నికల్లో నిలబడి గెలిత్తే వాల్లేం జేత్తారో మనకు తెలేదేమన్నా.. యిట్లా నాయాల్లు యెవరు గద్దెనెక్కినా వొరిగేదేముంది?" (యీల్లు పెజాసేవ సేత్తారంట) – ఇవి కాలక్షేపానికి రాసిన వాక్యాల్లా కన్పించవు. ఈ వాక్యాలలో ఆగ్రహం, అసంతృప్తి, ఆవేదన, తెగింపు కన్పిస్తోంది. నీళ్ళు నమిలినట్లుగా లేదు. ఈడ్చి చెంపకేసి కొట్టినట్లుగా ఉంది. సామాజిక స్థితిని వ్యాఖ్యానించడం; ఒక కఠోర సత్యాన్ని ధైర్యంగా ఎదుర్కోవడం... పై వాక్యాలలో అగుపిస్తుంది. దీనిని బట్టి రచయిత దృక్పథం ఏంటో మనం అంచనా వేయవచ్చు.

యాభై ఏళ్ళ చరిత్ర గల కథకులు శాంతినారాయణ గారు. 1972తో మొదలుపెట్టి ఇప్పటిదాకా "రక్తపు ముద్ద పిలిచింది, రస్తా, పల్లేరు ముళ్ళు, నమ్ముకున్న రాజ్యం, కొండచిలువ, బతుకుబంతి... వంటి కథా సంపుటాలు, నాగలకట్ట సుద్దులు... లాంటి కాలం కథానికలు ప్రకటించి పాఠకుల మన్నన పొందిన కథా నేపథ్యం ఆయనది.

శ్రామిక వర్గం, పీడిత జనం, వ్యవసాయ కూలీ జీవితం, పల్లెల్లోని దుర్మార్గాలు, వ్యవసాయం గిట్టుబాటు ధరగా మారనివ్వని దళారీల ప్రభావం, వ్యవసాయ జీవిత సంక్షోభం, గ్రామీణ జీవిత బతుకు పోరాటాలు, శ్రామిక దోపిడి, ధనిక పేద వర్గాల మధ్య గల వైరుధ్యాలు, జీవితంలోని ఆటుపోట్లు, రాజకీయాల్లో కులచిచ్చు, మానవ సంబంధాలు, జీవితం వ్యాపారంగా మారిన విధానం... ఒక్కటేమిటి?!

వస్తు స్వీకరణలో బహిర్భూమితో ప్రారంభించి ఫేస్‌బుక్ దాకా; తల్లిపాల దగ్గర నుండి ప్రపంచీకరణ దాకా రాజకీయాలలో నాయకుల కులపెత్తనం మొదలు ప్రాంతీయ అస్తిత్వం దాకా... మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి, సామాన్య, పేద, బడుగు, బలహీన వర్గ ప్రజా జీవితాలని వారి స్థల కాలాల్ని తన అనుభవంలోకి తెచ్చుకొని సాంఘిక, ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక, మానవీయ కోణం నుండి అనేక సంఘటనల్ని నిర్భయంగా కథా సందర్భం చేసిన ఆనవాళ్ళే ఆయనలో ఎక్కువ.

ఒక సాహిత్య సృజనకారుడిగానే కాకుండా సాహిత్య పోషకుడిగా అనంతపురం జిల్లా రచయితల మధ్య;